అందుబాటులో అవసరమైన ఎరువులు : కలెక్టర్

ప్రజాశక్తి కడప అర్బన్

రైతులకు ఎరువులు సకాలంలో రైతు సేవా కేంద్రాల ద్వారా అందేలా పక్కా ప్రణాళికతో క్షేత్రస్థాయి సిబ్బందితో సమన్వయం చేసుకుంటూ పటిష్ట చర్యలు చేపట్టాలని వ్యవసాయ శాఖ, మార్కెటింగ్ శాఖ అధికారులను కలెక్టర్ డాక్టర్. శ్రీధర్ చెరుకూరి ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ ఛాంబర్లో ఎరువుల నిల్వలు,విక్రయాలు, మార్కెటింగ్, పంటలు తదితర అంశాలపై వ్యవసాయ, మార్కెటింగ్ మార్క్‌ఫెడ్, డిసిఎంఎస్ శాఖా అధికారులు, ప్రైవేట్ ఎరువుల కంపెనీల ప్రతినిధులతో జెసి అదితి సింగ్‌తో కలిసి కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎరువులు అవసరమైన మేర స్టోరేజీ అందుబాటులో ఉన్నాయన్నారు. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని చెప్పారు. జిల్లాలో ఇప్పటి వరకు ఆర్ఎస్‌కెలలో 2900 టన్నుల ఎరువులు అందుబాటు లో ఉన్నాయని రైతులు వినియోగించు కోవాలన్నారు.

వి.ఎస్. ఆశయాలను కొనసాగిద్దాం

సిపిఎం ఆధ్వర్యంలో అచ్యుతానందన్‌కు నివాళి

ప్రజాశక్తి - కడప అర్బన్

కేరళ మాజీ ముఖ్యమంత్రి వి.ఎస్.అచ్యుతానందన్ ఆశయాలను కొనసాగిద్దామని సిపిఎం నాయకులు పిలుపునిచ్చారు. ఆయన సోమవారం అనారోగ్యంతో మరణించారు. మంగళవారం సిపిఎం జిల్లా కార్యాలయంలో అచ్యుతానందన్ చిత్రపటానికి సిపిఎం నాయకులు పూలమాలలువేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2006 నుంచి 2011 వరకు కేరళ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా పని చేశారని తెలిపారు. కేరళ ప్రతిపక్ష నాయకుడిగా పని చేశారని పేర్కొన్నారు. కేరళ రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రగామిగా నిలపడంలో విశేష కృషి చేశారన్నారు. తన చివరి శ్వాస వరకు కార్మిక, కర్షక, పీడిత ప్రజల కోసం పనిచేశారని చెప్పారు. కేరళలో వామపక్ష ప్రభుత్వం ఏర్పడంలో ముఖ్యమైన పాత్ర పోషించిన ఎర్ర సూర్యుడు అని కొనియాడారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్, నగర కార్యదర్శి రామ్మోహన్, సిఐటియు జిల్లా అధ్యక్షుడు కామనూరు శ్రీనివాసులు రెడ్డి, రైతు సంఘం దస్తగిరి రెడ్డి, వ్యవసాయ సంఘం అన్వేష్, జెవివి నాయకులు వెంకటేశ్వర్లు, మెడికల్ రామాంజనేయులు, రఘు, నర్సింహ పాల్గొన్నారు.

ప్రజాశక్తి-అట్లూరు : క్రాస్ రోడ్‌లోని సిపిఎం కార్యాలయంలో కేరళ మాజీ ముఖ్యమంత్రి వి.ఎస్ అచ్యుతానందన్ మృతి పట్ల సంతాపాన్ని తెలియజేశారు. చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు పి. చాంద్‌బాషా, మండల పార్టీ కార్యదర్శి ఐ.రమణయ్య, సిపిఎం నాయకులు దుర్గయ్య, సస్య, లత, నారాయణమ్మ, గంగయ్య, పెంచలయ్య, కొండయ్య, శివకుమార్, రవి, సిద్దయ్య, చిన్నయ్య, భూమయ్య పాల్గొన్నారు.

బ్రహ్మంగారి మఠం : స్థానిక సుందరయ్య భవనంలో సిపిఎం ఆధ్వర్యంలో కేరళ మాజీ ముఖ్యమంత్రి వి.ఎస్ అచ్యుతానందన్ మృతి పట్ల సంతాపాన్ని తెలిపారు. అచ్యుతానందన్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.

అచ్యుతానందన్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సిపిఎం నాయకులు

కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి గండి సునీల్ కుమార్, నాయకులు గండి గురయ్య, ఎర్రపల్లి అజయ్, కార్యకర్తలు చిన్నయ్య, కలివేల రాజశేఖర్, గురయ్య, ఆంజనేయులు, వెంకటేష్ పాల్గొన్నారు.

జమ్మలమడుగు రూరల్ : మైలవరం మండలం వేపరాలలో జమ్మలమడుగు పట్టణంలోని బస్టాండ్ వద్దనున్న స్థూపం వద్ద సిపిఎం ఆధ్వర్యంలో కేరళ మాజీ ముఖ్యమంత్రి వి.ఎస్ అచ్యుతానందన్ మృతికి మంగళవారం సంతాపం తెలిపి ఆయన చిత్రపటానికి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు వీరబాల్.శివ నారాయణ , డివైఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి వీరబాల శివకుమార్, మైలవరం సిపిఎం పార్టీ నాయకులు కొండయ్య, సంజీవ రాయుడు, పెద్ద, లక్ష్మీ నారాయణ, దాసు, నారాయణ, సూరి, చిరంజీవి, జమ్మలమడుగు పార్టీ పట్టణ కార్యదర్శి జి ఏసుదాస్, సిపిఎం పట్టణ కమిటీ సభ్యుడు ఏ వినయ్ కుమార్, ప్రసాద్ రెడ్డి అబ్రహం, వెంకటస్వామి, కుమార్ గుర్రం బాషా, పాల్గొన్నారు.

జీతాల చెల్లింపులో జాప్యం తగదు : యుటిఎఫ్

సమావేశంలో మాట్లాడుతున్న యుటిఎఫ్ నాయకులు మహేష్‌బాబు

ప్రజాశక్తి - కడప అర్బన్

జూన్‌లో జరిగిన ఉపాధ్యాయ బదిలీల ద్వారా ఇతర పాఠశాలలకు వెళ్లిన ఉపాధ్యాయుల జీతాలు చెల్లింపులో ఆలస్యం తగదని యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాదన విజయకుమార్,పాళెం మహేష్ బాబు తెలిపారు. మంగళవారం యుటిఎఫ్ భవన్‌లో ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జూన్‌లో బదిలీలు, ఉద్యోగోన్నతులు, రీ అపార్షన్‌మెంట్ కారణంగా కొత్త కేడర్ స్ట్రెంత్ దానికనుగుణంగా పొజిషన్ ఐడిలు రాకపోవడం వల్ల ఉపాధ్యాయుల జీతాలు నిలిచిపోయాయని తెలిపారు. జీతాలు చెల్లించేందుకు వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రీ-అపార్షన్‌మెంట్ అప్‌గ్రేడేషన్ పోస్టుల్లో చేరిన ఉపాధ్యాయులకు జూన్ నుంచి జీతాలు పొజిషన్ ఐడిలు లేని కారణంగా చెల్లించడం లేదని, వాటిని పరిష్కరించడానికి ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకోవాలని కోరారు. బదిలీలకు ముందే ఏ పోస్టు ఏ పాఠశాలకు షిఫ్ట్ అవుతుందో విద్యాశాఖ ఉన్నతాధికారులకు తెలిసినా ఆర్థిక శాఖ అనుమతి తీసుకోవడంలో జాప్యం చేయడం, సిఎఫ్ఎంఎస్ అధికారులతో మాట్లాడి పొజిషన్ ఐడిలు క్రియేట్ చేయకపోవడం వల్ల ఉపాధ్యాయుల జీతాలు చెల్లింపు ఆలస్యమైందని విమర్శించారు. గత బదిలీలలో కూడా ఇదే పరిస్థితి కొనసాగిందని, ఎప్పుడు బదిలీలు జరిగినా వేతనాలు ఆలస్యమవుతుండడంతో తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేసారు. జులై జీతాలతో పాటే జూన్ అరియర్ బిల్లులను అనుమతినివ్వాలని తెలిపారు. తక్షణం ఉపాధ్యాయ జీతాల చెల్లింపుకు తగు చర్యలు అధికారులు తీసుకోవాలని, జీతాల బిల్లులు సమర్పించేందుకు సమయం పొడిగించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో జిల్లా సహాధ్యక్షులు వై.రవికుమార్, డి.సుజాత రాణి, జిల్లా కార్యదర్శులు సి.వి.రమణ, ఏజాస్ అహమ్మద్, ప్రసన్న లక్ష్మి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డి.కృష్ణారెడ్డి, రూతు ఆరోగ్యమేరీ నాయకులు గాజులపల్లి గోపీనాథ్, రామకేశవ, వీరనారాయణ, శంకర్ రెడ్డి, దేవదత్తం, ఈశ్వర రావు, సురేష్ కుమార్ పాల్గొన్నారు.

సిసి రోడ్లను వేగవంతంగా పూర్తి చేయాలి

ప్రజాశక్తి - బ్రహ్మంగారి మఠం : పల్లె పండుగ కింద మంజూరైన సిసి రోడ్ల పనులను వెంటనే ప్రారంభించి పూర్తిచేయాలని పంచాయతీరాజ్ డిఇ మధుసూదన్ పేర్కొన్నారు.మంగళవారం ఆయన మండల పరిషత్ కార్యాలయంలో కొత్తగా వచ్చిన ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో సమావేశమయ్యారు. మండల టిడిపి అధ్యక్షులు చెన్నుపల్లె సుబ్బారెడ్డి డిఇతో పలు విషయాలు చర్చిం చారు. కార్యక్రమంలో సోమిరెడ్డిపల్లి సహకార సంఘం చైర్మన్ యల్లటూరు సాంబశివారెడ్డి ,కానాల మల్లికార్జున రెడ్డి, చిలమల నాగయ్య పాల్గొన్నారు.

అనాథ ఆశ్రమంలో అన్నదానం

ప్రజాశక్తి - వేంపల్లె : స్థానిక గండి రోడ్డులో ఉన్న మదర్ థెరిస్సా అనాథ వృద్ధాశ్రమంలోని వృద్ధులకు అన్నదానం కార్యక్రమం చేపట్టారు. మంగళ వారం చక్రాయపేట మండలానికి చెందిన టిడిపి నేత కర్నాటి భరత్ రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా చక్రాయపేటలోని వాసు స్టూడియో ఆధ్వర్యంలో వృద్ధాశ్రమంలో అన్నదానం చేసి, పండ్లు పంపిణీ చేశారు. చక్రాయపేటలోని ఎస్‌సి హాస్టల్‌లోని విద్యార్థుల మధ్య కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. విద్యార్థులకు ప్యాడ్, పెన్సిల్, నోటు పుస్తకాలు అందజేశారు.

మైనర్లకు వాహనాలు ఇవ్వొద్దు

ప్రజాశక్తి - వేంపల్లె : ట్రాఫిక్ నిబంధనలను అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని సిఐ నరసింహులు పేర్కొన్నారు. మంగళవారం స్థానిక పోలీసు స్టేషన్‌లో 'మైనర్ డ్రైవింగ్ ప్రమాదాలకు సంకేతం' అనే వాల్ పోస్టర్లను సిఐ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైనర్లకు మోటర్ బైకులను ఇవ్వరాదని చెప్పారు. మోటర్ బైకులను తల్లిదండ్రులు ఇవ్వడం వల్ల ప్రమాదాలు ఎక్కువగా చోటు చేసు కుంటున్నాయని పేర్కొన్నారు. వాటిని నివారణకు ప్రతి ఒక్కరూ సహ కరించాలని కోరారు. వాహనాలు నడిపే ప్రతి వాహన దారుడు లైసెన్సులను తమ వద్ద ఉంచుకోవాలని సూచించారు. రికార్డులు సక్రమంగా పెట్టుకోవాలని కోరారు. వేగంగా వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు జరుగుతాయని తెలిపారు. వాల్ పోస్టర్లను ఆటోల వెనుక ప్రజలకు తెలిసేలా అంటించాలని కోరారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ రూల్స్ పాటించాలి

- కడప డిఎస్‌పి ఎ.వెంకటేశ్వర్లు

ప్రజాశక్తి - కడప అర్బన్

ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ రూల్స్ పాటించాలని కడప డిఎస్‌పి ఎ.వెంకటేశ్వర్లు చెప్పారు. మంగళవారం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఆవరణలో ఆటో డ్రైవర్లకు రహదారి భద్రత నిబంధనలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్‌పి ఇ.జి అశోక్ కుమార్ ఆదేశాల మేరకు రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకోకుండా నివారించేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి తెలిపారు. ఆటో డ్రైవర్లు డ్రైవింగ్ లైసెన్సులు, రికార్డులు తప్పక కలిగి ఉండాలని చెప్పారు. పరిమితికి మించి ప్రయాణికులను ఆటోలో ఎక్కించుకోకూడదన్నారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారికి మోటారు వాహనాల చట్టం ప్రకారం జరిమానాలు విధిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ట్రాఫిక్ సిఐ జావీద్, ట్రాఫిక్ ఎస్‌ఐ జయరాముడు, వన్ టౌన్ ఎస్‌ఐ ప్రతాప్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

నేడు గండి క్షేత్రంలో బహిరంగ వేలం పాట

ప్రజాశక్తి -చక్రాయపేట : జిల్లాలోని పుణ్య క్షేత్రమైన గండి శ్రీ వీరాంజనేయ స్వామి ఆలయంలో బుధవారం ఇ- టెండర్, స్టీల్ టెండర్, బహిరంగ వేలం పాటలు నిర్వహిస్తున్నట్లు ఆలయ సహాయ కమిషనర్ వెంకటసుబ్బయ్య, చైర్మన్ కావలి కృష్ణ తేజ ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. గండి క్షేత్రంలోని ఆవరణంలో టోల్గేట్ వసూలు చేసుకునేందుకు రూ. 5 లక్షలు డిపాజిట్ చెల్లించి వేలంపాటలో పాల్గొనాలన్నారు. శ్రావణమాసంలో పుష్పాలంకరణ చేయడానికి రూ.10 వేలు డిపాజిట్ చెల్లించి ఐదు శ్రావణ శ్రావణమాసాలు పుష్పాలంకరణ చేసేందుకు బహిరంగ వేలం ఇ టెండర్ /స్టీల్ టెండర్ టెండర్లు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. బుధవారం ఉదయం 10 గంటలకు గండి క్షేత్రం లోని కార్యాలయంలో వేలంపాటలు నిర్వహిస్తామన్నారు.

తలపడుతున్న కడప, నెల్లూరు జట్లు

గెలుపు దిశగా కడప, చిత్తూరు జట్లు

ప్రజాశక్తి - కడప : ఎసిఎ సౌత్ జోన్ అండర్ -16 మల్టీ డే క్రికెట్ టోర్నమెంట్‌లో భాగంగా కెఒఆర్ఎం క్రికెట్ మైదానంలో నిర్వహిస్తున్న మ్యాచ్ లో కడప జట్టు విజయం సాధించే దిశగా పయనిస్తుంది. ఈ మ్యాచ్‌లో మొదటి ఇన్నింగ్స్‌లో నెల్లూరు జట్టు 78 పరుగులు చేసింది. కడప జట్టు మొదటి ఇన్నింగ్స్‌లో 140 పరుగులు చేసింది. మూడు వికెట్ల నష్టానికి 73 పరుగుల ఓవర్ నైట్ స్కోరుతో రెండవ రోజు బ్యాటింగ్ ప్రారంభించిన నెల్లూరు జట్టు రెండవ ఇన్నింగ్స్‌లో 69.2 ఓవర్లలో 215 పరుగులకు అన్ని వికెట్లు కోల్పోయింది. ప్రాజెక్టులోని వెంకట రిషిత్ 44, జాన్ బెన్యాన్ 32 పరుగులు చేశారు. కడప జట్టులోని బైబిల్ అద్భుతంగా బోరింగ్ ప్రదర్శించి 6 వికెట్లు తీసుకున్నాడు హితేష్ 3 వికెట్లు తీసుకున్నాడు. అనంతరం రెండవ ప్రారంభించిన కడప జట్టు ఆటో సమయానికి 37.0 ఓవర్లలో ఐదు వికెట్లు నష్టానికి 95 పరుగులు చేసింది. కడప జట్టు విజయం సాధించేందుకు ఇంకా 59 పరుగులు చేయాల్సి ఉంది.

వైఎస్ రాజారెడ్డి ఎసిఎ స్టేడియంలో జరుగుతున్న మ్యాచ్‌లో చిత్తూరు జట్టు విజయం సాధించే దిశగా పయనిస్తుంది. ఈ మ్యాచ్‌లో మొదటి ఈన్నింగ్స్‌లో అనంతపురం జట్టు 128 పరుగులు చేసింది. చిత్తూరు జట్టు మొదటి ఇన్నింగ్స్‌లో 184 పరుగులు చేసింది. రెండవ రోజు బ్యాటింగ్ ప్రారంభించిన అనంతపురం జట్టు రెండవ ఇన్నింగ్స్‌లో 66.3 ఓవర్లలో 252 పరుగులకు అన్ని వికెట్లు కోల్పోయింది. ఆ జట్టులోని ఆదినారాయణ రెడ్డి 69, కౌశిక్ 59, దేవాన్ష్ 51 పరుగులు చేశారు. చిత్తురు జట్టులోని రక్షణ సాయి అద్భుతంగా బౌలింగ్ ప్రదర్శించి ఆరు వికెట్లు తీసుకున్నాడు. జయప్రకాష్ 3 వికెట్లు తీసుకున్నాడు. అనంతరం రెండవ ఇన్నింగ్స్ ప్రారంభించిన చిత్తూరు జట్టు ఆట ముగిసే సమయానికి 26.0 ఓవర్లను రెండు వికెట్లు నష్టానికి 51 పరుగులు చేసింది. చిత్తూరు జట్టు విజయం సాధించేందుకు ఇంకా 146 పరుగులు చేయాల్సి ఉంది.

పోలేరమ్మ గుడి, మసీదు విషయంలో వివాదం

- పోలీసులను ఆశ్రయించిన ఇరుగ్రూపులు

ప్రజాశక్తి - పులివెందుల టౌన్

పట్టణంలోని గుంత బజార్‌లో ఉన్న మసీదు వద్ద ప్రాచీన కాలం నుంచి వెలిసిన పోలేపల్లి పోలేరమ్మ గుడి, పక్కనే ఉన్న మసీదు గోడ విషయమై ఇరు గ్రూపుల మధ్య వివాదం తలెత్తింది. గతంలో ఈ గుడి వద్ద పూజలు చేయవద్దంటూ ఓ గ్రూపు వారు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎన్నో వందల సంవత్సరాల నుంచి ఇక్కడ ఆలయం ఉందని తమకు అడ్డు చెప్పవద్దని మరో గ్రూపు వారు గతంలో వివ రించి ఉన్నారు. అప్పట్లో ఈ విషయం పోలీసుల దృష్టికి వెళ్ళింది. పోలీ సులు ఈ వివాద విషయమై ఇరు గ్రూపుల వారికి సర్ది చెప్పి పంపారు. తాజాగా మంగళవారం పోలేపల్లి పోలేరమ్మ గుడి ప్రాంగణం విష యమై మరోమారు ఇరు గ్రూపుల మధ్య వివాదం తలెత్తింది. అక్కడ ఒక శూలాం గుడి ముంగిట ఉండేది. దాన్ని ఎవరో తీసివే యడంతో తిరిగి శూలాన్ని ఏర్పాటు చేస్తుంటే ఒక గ్రూపునకు చెందిన వారు అడ్డు కున్నారు. దీంతో ఇరు గ్రూపుల వారు ఆ ప్రాంతంలో మోహరించారు. విషయం తెలుసుకున్న పోలీ సులు వారందరినీ పోలీస్ స్టేషన్‌కు పిలిపించారు. డిఎస్‌పి మురళి నాయక్ వారితో చర్చించారు. అనంతరం అక్కడ నుంచి పోలేరమ్మ గుడి ప్రాంతానికి చేరుకొని పరిశీలించారు. బుధవారం ఆర్ డిఒ, తహశీల్దార్ సమక్షంలో సర్వే చేసి సమస్యను పరిష్క రిస్తామని డిఎస్‌పి చెప్పడంతో వారు వెళ్లిపోయారు.

ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన కల్పించాలి

కాలుష్య నియంత్రణ సంస్థ చైర్మన్ పి.కృష్ణయ్య

ప్రజాశక్తి - కడప

ప్లాస్టిక్ వాడకం వల్ల కలిగే హానిపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని రాష్ట్ర కాలుష్య నియంత్రణ సంస్థ చైర్మన్ డాక్టర్ పి. కృష్ణయ్య పేర్కొన్నారు .మంగళవారం జిల్లా సచివాలయంలోని బోర్డు రూము సమావేశపు మందిరంలో రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి చైర్మన్ అధ్యక్షతన జిల్లాలో ప్లాస్టిక్ నియంత్రణకు తీసుకుంటున్న, తీసుకోవాల్సిన చర్యలపై సంబంధిత శాఖల అధికారులతో జెసి అదితిసింగ్‌తో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని అర్బన్ ప్రాంతాలలో మున్సిపల్ కమిషనర్లు గ్రామీణ ప్రాంతాలకు సంబంధించి జిల్లా పంచాయతీ అధికారి ప్లాస్టిక్ నిషేధంపై ఎక్కువ శ్రద్ధ తీసుకొని వాడకం వల్ల జరిగే అనర్థాలపై అవగాహన కల్పించాలని తెలిపారు. దీంతోపాటు పక్కాగా డ్రెయినేజీ వ్యవస్థ నిర్వహణతో పాటు ఈ అంశాన్ని పర్యవేక్షించేందుకు క్షేత్రస్థాయిలో ఉన్న సచివాలయ సిబ్బందిని కూడా భాగస్వామ్యం చేసి మరింత అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలో సిమెంట్ ఫ్యాక్టరీలో ఎక్కువగా ఉన్నందున ఇందులో నుంచి వచ్చే వ్యర్థ పదార్థాల వల్ల కాలుష్యం కాకుండా కాలుష్య నియంత్రణకు తీసు కోవలసిన చర్యలపై సంబంధిత అధికారులు దృష్టి పెట్టాలని పేర్కొన్నారు. రోడ్డుకు ఇరువైపులా వేస్ట్ ను డంపింగ్ చేయడం వల్ల పర్యావరణ కాలుష్యం ఏర్పడుతుందని చెప్పారు. ప్లాస్టిక్ వాడకాన్ని అరికట్టేందుకు ప్రధానంగా బస్టాండ్లు, రైల్వేస్టేషన్లలో తనిఖీలు చేపట్టాలన్నారు. ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా అరికట్టేందుకు మార్కెట్, హోల్ సేల్ షాపులలో తనిఖీలు చేపట్టి నియమ నిబంధనలను అతిక్రమించిన వారిపై జరిమానాల విధించాలన్నారు.. ప్రత్యామ్నాయంగా సంచి బ్యాగులు, క్లాత్ బ్యాగులు వినియోగాన్ని ప్రోత్సహించాలనన్నారు. జెసి మాట్లాడుతూ జిల్లాలో కాలుష్య నియంత్రణకు తీసుకోవాల్సిన చర్యలపై ఎంపిడిఒలు, మున్సిపల్ కమిషనర్లతో సమావేశం నిర్వహించి ఇందుకు అనుగుణంగా చర్యలు చేపడుతామని చెప్పారు. ప్లాస్టిక్ నిషేధం పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించేలా చర్యలు తీసుకుంటామని చైర్మన్‌కు వివరించారు సమావేశంలో కాలుష్య నియంత్రణ మండలి ఇఇ సుధ, పరిశ్రమల శాఖ జిఎం చాంద్‌బాషా, కడప మున్సిపల్ కమిషనర్ మనోజ్ రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు..

సమావేశంలో మాట్లాడుతున్న సంస్థ చైర్మన్ కృష్ణయ్య

మున్సిపల్ కార్మికుల అర్ధనగ్న ప్రదర్శన

- 10వ రోజుకు కార్మికుల సమ్మె

- డిమాండ్లు పరిష్కరించేంత వరకూ సమ్మె

- సిఐటియు నగర ప్రధాన కార్యదర్శి వెంకటసుబ్బయ్య

అర్ధనగ్న ప్రదర్శన ద్వారా నిరసన తెలియజేస్తున్న కార్మికులు

ప్రజాశక్తి - కడప అర్బన్

మున్సిపల్ ఇంజినీరింగ్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని చేపట్టిన సమ్మె మంగళవారం నాటికి పదవ రోజుకు చేరుకుంది. సమ్మెలో భాగంగా కార్పొరేషన్ కార్యాలయం నుంచి డాన్ బోస్కో ఐటిఐ వరకు అర్ధ నగ్న ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు నగర ప్రధాన కార్యదర్శి వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ మున్సిపల్ ఇంజినీరింగ్ కార్మికులకు గతంలో ఇచ్చిన జీవోను సవరించి 124 ఇచ్చారని తెలిపారు. ఇది దుర్మార్గమైన జీవో అన్నారు. మున్సిపల్ ఇంజినీరింగ్ కార్మికుల జీవో నంబర్ 36 ను అమలు చేయాలని 2 నెలల నుంచి ధర్నాలు, ఆందోళనలు నిర్వహించినా ఫలితం లేకపోవడంతో సమ్మెలోకి వెళ్లారని తెలిపారు. గతంలో ఉన్న జీవో నంబర్ 7 ప్రకారం రూ .15వేల నుంచి రూ.18,500, రూ.21,500 నుంచి రూ.21వేల నుంచి రూ.24,500 పెంచుతూ జీవో ఇచ్చారని పేర్కొన్నారు. తాము అడిగిన జీవో నంబర్ 36 ను అమలు చేయమంటే కార్మిక నాయకులను చర్చలకు పిలవకుండా జీవో విడుదల చేశారని తెలిపారు. ఇది ఎంతవరకు సమంజసమో ప్రభుత్వం చెప్పాలని ప్రశ్నించారు. కేడర్స్ స్ట్రెంత్ ఏర్పాటు చేయాలని కోరారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్, వారి కుటుంబంలో ఒక ఉద్యోగం, విరమణ వయసు 62 సంవత్సరాలు పెంచాలని, వారికి రిటైర్డ్ బెనిఫిట్స్ ఇవ్వాలని పేర్కొన్నారు. ఇటువంటి ఎన్నో సమస్యలపై తాము పోరాటం చేస్తూనే ఉన్నామని తెలిపారు. సమ్మెను కొనసాగిస్తున్నామని చెప్పారు. ప్రభుత్వం నాయకులను పిలిచి చర్చల ద్వారా కార్మికుల సమస్యలు పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం జీవోలు విడుదల చేయకుండా కార్మికులకు న్యాయం చేసే విధంగాఉండాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి, ఎం.విజయభాస్కర్, కోశాధికారి ఎస్.గోపి, ఉపాధ్యక్షులు కంచుపాటి తిరుపాల్, సహాయ కార్యదర్శులు ఎం. ఆనందరావు, టి.బ్రహ్మానందరెడ్డి, మున్సిపల్ నగర్ అధ్యక్ష, కార్యదర్శులు వై.ఎం.కేశవులు,రవి, డ్రైవర్స్ యూనియన్ నాయకులు ఎస్.కిరణ్, నగర సహాయ కార్యదర్శి ఇత్తడి ప్రకాష్, వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీరామ్, చిన్నరాయుడు, జయ పుత్రుడు, బద్రి, వెంకట శివ, వీరనారాయణ, ఎల్లయ్య, ప్రదీప్ కుమార్, సురేంద్ర, ఆఫీస్ స్టాఫ్ లోని అన్ని వింగ్స్ వారు పాల్గొన్నారు.

అవినీతిపై విచారణ చేపట్టాలి : వైసిపి

ప్రజాశక్తి - కడప

మాట్లాడుతున్న సాయిదత్త

గతంలో ఎన్నో అఘాయిత్యాలకు పాల్పడ్డ టిఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు తిరుమలేష్‌ను వదిలిపెట్టే ప్రసక్తే లేదని వైసిపి విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు సాయిదత్త అన్నారు. మంగళవారం వైసిపి జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. టిఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు అని పేరు చెప్పుకొని విద్యార్థుల సమస్యలపై పోరాడకుండా అవినీతికి పాల్పడుతున్నారని అన్నారు. కడప ఎమ్మెల్యే అనుచరుడుగా బెదిరిస్తూ వసూళ్లకు, అవినీతికి పాల్పడుతూ ఉన్నారని తెలిపారు. ఆయనపై చర్యలు తీసుకునేంత వరకు వైసిపి పోరాటం చేస్తుందని చెప్పారు. కడప ఎమ్మెల్యే మాధవి పేరు చెప్పుకొని సెటిల్‌మెంట్లు, స్కూల్లో, కళాశాల యజమానుల ను బెదిరిస్తున్నారని పేర్కొన్నారు. మాట వినకుంటే నోటీసులు పంపిస్తామని భయపడుతున్నారని అన్నారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆయనపై కఠిన చర్యలు ఉంటాయి అన్నారు. మహానాడు సందర్భంగా జిల్లాలో విద్యాసంస్థల నుంచి వసూళ్లు చేశారు అన్నారు. ఎమ్మెల్యే దగ్గర గొప్పల కోసం మేయర్ సురేష్ బాబు ఇంటి పై చెత్త వేయించారు అన్నారు. తిరుమలేశ్ అవినీతి అరాచకాలపై ఎమ్మెల్యే మాధవి విచారణ చేపట్టాలన్నారు. విలేకరుల సమావేశంలో వైసిపి విద్యార్థి విభాగం నాయకులు పాల్గొన్నారు.

పార్టీ నుంచి తిరుమలేష్ సస్పెన్షన్

ప్రజాశక్తి - కడప అర్బన్ : టిడిపి కడప ఎమ్మెల్యే మాధవి ముఖ్య అనుచరుడు తిరుమలేష్‌ను పార్టీ నుంచి సస్పెండ్ చేశారు. మహానాడు, ఎమ్మెల్యే పేరు చెప్పి విద్యాసంస్థల వద్ద డబ్బు వసూలు చేసినట్లు ఆయనపై ఆరోపణలు వచ్చాయి. మంత్రి నారాయణకు చెందిన విద్యాసంస్థల వద్ద కూడా తిరుమలేష్ వసూళ్లకు యత్నించినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో టిడిపి అధిష్ఠానానికి నారాయణ ఫిర్యాదు చేశారు. దీంతో తిరుమలేష్‌ను సస్పెండ్ చేయాలని ఆదేశాలు జారీ చేశారు.

డ్రోన్ టెక్నాలజీని సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి - పులివెందుల రూరల్ : రైతులు డ్రోన్ టెక్నాలజీని సద్వినియోగం చేసుకోవాలని సహాయ వ్యవసాయ సంచాలకులు ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని నల్లపురెడ్డిపల్లి గ్రామంలో మంగళవారం మండల వ్యవసాయ అధికారి చెన్నారెడ్డి ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సహాయ వ్యవసాయ సంచాలకుల్డి మాట్లాడుతూ రైతులు డ్రోన్ టెక్నాలజీ ద్వారా తక్కువ సమయంలో ఎక్కువ ఎకరాలకు పురుగు మందులు పిచికారి చేసుకున్నట్లయితే ఖర్చులు ఆదా అవుతుందన్నారు. కార్యక్రమంలో రైతులకు ఉచితంగా కందులు మినీ కిట్స్ పంపిణీ చేశారు. గ్రామంలోని అరటిపంటను, కూరగాయల పంటలను పరిశీలించారు.. కార్యక్రమంలో రైతులు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, మాస్టర్ ట్రైనర్ భాస్కర్ రెడ్డి, స్థానిక రైతు సేవా కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన

ప్రజాశక్తి - చింతకొమ్మదిన్నె : ఎస్‌పి, డిఎస్‌పి ఆదేశాల మేరకు మంగళవారం చింతకొమ్మదిన్నె జిల్లా పరిషత్ హై స్కూల్‌లో విద్యార్థులకు సైబర్ నేరాలు, డ్రగ్స్, మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాల గురించి విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌ఐ మాట్లాడుతూ డ్రగ్స్, మత్తు పదార్థాలు వాడడం వల్ల ఆరోగ్యంతో పాటు జీవితాలు చిన్నాభిన్నమవుతాయని పేర్కొన్నారు. సైబర్ నేరగాళ్లు మన ఫోన్లకు పలు రకాల మెసేజ్లతో పాటు యాప్, లింకులను పంపి మన బ్యాంకు ఖాతాలో ఉన్న డబ్బుని లాగేసుకుంటారని చెప్పారు. సోషల్ మీడియాలో చూసి నేరాలు, ఘోరాలు చేస్తున్నారని, టెక్నాలజీ అందుబాటులోకి వచ్చిందని ఎవరు చేసినా తప్పించుకునే మార్గం లేదని అందువల్ల విద్యార్థులు వాటికి దూరంగా ఉండాలన్నారు.

సస్యరక్షణ పద్ధతులు పాటించాలి

ప్రజాశక్తి - ముద్దనూరు

పొద్దుతిరుగుడు పంటను పరిశీలిస్తున్న జెడిఎ

రైతులు సమగ్ర సస్య రక్షణ పద్ధతులను పాటించి పంటలు సాగు చేస్తే మంచి దిగుబడులు సాధించవచ్చని జిల్లా సంయుక్త వ్యవసాయ సంచాలకులు బి.చంద్రానాయక్ రైతులకు సూచించారు. రాజుగురువాయపల్లె గ్రామంలో బెట్టకు గురవుతున్న పొద్దుతిరుగుడు పంటను మంగళవారం స్థానిక ఎడిఎ కె.రామమోహన్ రెడ్డితో కలిసి పరిశీలించారు. గ్రామ రైతులను అడిగి పంట సాగు వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రొద్దుతిరుగుడు పంట సాగు చేసేందుకు ఎరువులు, విత్తనాలు, సేద్యానికి వేల వరకు ఖర్చు అయిందని రైతులు ఆయన దృష్టికి తెచ్చారు. పంట వేసి 55 రోజులు అవుతుందని సకాలంలో వర్షాలు రాక తేమ శాతం లేనందు వల్ల పంట మొత్తం బెట్టకు గురై ఎండి పోవడంతో తీవ్రంగా నష్టపోతున్నామని ఆదుకోవాలని రైతులు కోరారు. జెడిఎ మాట్లాడుతూ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేస్తామన్నారు. వ్యవసాయ అధికారుల సూచనలు సలహాలు మేరకే ఎరువులు వాడుకోవాలని సూచించారు. అనంతరం కమ్మవారిపల్లె గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమంలో పాల్గొని రైతులకు ఉచితంగా మినికిట్స్ పంపిణీ చేశారు.

అభివృద్ధి పనులను పూర్తి చేసేందుకు చర్యలు

- సిఎంకు జి.వి.ప్రవీణ్ కుమార్‌రెడ్డి విజ్ఞప్తి

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

నియోజకవర్గంలో ప్రజలకు అత్యంత అవసరమైన అభివృద్ధి పనులను మన కూటమి ప్రభుత్వంలో త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును కలిసి జి.వి.ప్రవీణ్ కుమార్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు అత్యంత అవసరమైన కూరగాయల మార్కెట్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. తాగునీటి సరఫరా కోసం 52 సంవత్సరాల కిందట ఏర్పాటు చేసిన తాగునీటి సరఫరా పైపులన్నీ పూర్తిగా శిథిలావస్థకు చేరుకున్న పరిస్థితులలో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కొత్త పైపులైన్ల నిర్మాణ పనులు చేపట్టడం ద్వారా ప్రజలందరికీ మంచినీటిని అందించే అవకాశం ఉంటుందని ఆ పనులు వెంటనే చేపట్టాలని కోరారు. డ్రెయినేజీ వ్యవస్థ సరిగా లేక చిన్నపాటి వర్షం పడినా మురుగు నీరంతా రోడ్లపైకి వచ్చి ప్రజలకు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారన్నారు. వీటికోసం మరో దాదాపు రూ.163 కోట్ల వ్యయంతో 8.87 కిలోమీటర్ల పొడవైన సిమెంట్ కాంక్రీట్ డ్రైన్లు, 24 ఎంఎల్డీ సామర్థ్యంతో మురుగునీటి పారిశుధ్య కేంద్రం కూడా ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రొద్దుటూరు మున్సిపాలిటీ పరిధిలోని ఐదు ప్రధాన కాలువల నుంచి ప్రవహిస్తున్న మురుగు నీరు ప్రొద్దుటూరు మండల పరిధిలోని గ్రామాలలో పంట పొలాలను తీవ్రంగా దెబ్బతీస్తున్నాయని, ఈ పరిస్థితిని సీవరేజి ట్రీట్మెంట్ ప్లాంట్ ఏర్పాటు చేయడం ద్వారా పరిష్కరించలన్నారు. ప్రొద్దుటూరు నుంచి రాయలసీమ థర్మల్ విద్యుత్ కేంద్రం, స్టీల్ ప్లాంట్, కొత్తగా నిర్మించిన హౌసింగ్ కాలనీ వీటినన్నింటిని కూడా వేగంగా చేరుకోవడం కోసం పెన్నానదిపై హైలెవల్ వంతెన నిర్మాణం కోసం రూ.53 కోట్లతో జరుగుతున్న పనులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఈ సమస్యలన్నీటిపై చంద్రబాబును విన్నవించగా ఆయన సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.

ఇంటర్ సిసిఐ డ్రాయింగ్ పోటీకి చీఫ్ జడ్జిగా మల్లయ్య

ప్రజాశక్తి - కడప అర్బన్ : హ్యూమానిటీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈనెల 27న విశాఖపట్నంలోని గీతాం విశ్వవిద్యాలయంలో నిర్వహించబోయే ఇంటర్ సిసిఐ డ్రాయింగ్ పోటీలో జాతీయ స్థాయి ప్రతిభావంతుడు, పలు అవార్డులు అందుకున్న బీరీ గంపమల్లయ్య చీఫ్ జడ్జిగా ఎంపికయ్యారు. ఈ సందర్భంగా గంప మల్లయ్య మాట్లాడుతూ ఎంతోమంది సీనియర్ కళాకారులు ఉన్నా ఈ అవకాశాన్ని తనకు ఇవ్వడం ఎంతో కృతజ్ఞతగా భావిస్తున్నానని అన్నారు. దీన్ని తాను గౌరవంగా కాకుండా ఒక బాధ్యతగా తీసుకుంటానని చెప్పారు. పోటీ ఉదయం 9:00 నుంచి మధ్యాహ్నం 1:30 వరకు ఉంటాయని పేర్కొన్నారు. వందలాది మంది విద్యార్థులు పాల్గొంటారని చెప్పారు. కార్యక్రమం ద్వారా యువ కళాకారుల అంతర్గత ప్రతిభను వెలికి తీసేందుకు వీలవుతుందని తెలిపారు.

భార్యను హత్య చేసిన కేసులో భర్త అరెస్టు

ప్రజాశక్తి - చాపాడు: మండల పరిధిలోని ఎం సుజాత (36)ను హత్య చేసిన సంఘటనలో నిందితుడు, ఆమె భర్త గోపాల్‌ను మంగళవారం పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా రూరల్ సిఐ శివశంకర్ యాదవ్ మాట్లాడుతూ చియ్యపాడు గ్రామానికి చెందిన గోపాల్ తన అక్క కూతురైన సుజాతను 20 ఏళ్ల కిందటే వివాహం చేసుకున్నాడని పేర్కొన్నారు. వీరికి ఇద్దరు కుమారులున్నారని, పదేళ్ల పాటు అన్యోన్యంగా ఉన్నారని, తరువాత వీరి మధ్య మనస్పర్థలు ఏర్పడ్డాయన్నారు. ఈ మధ్యకాలంలో తన భార్య ఇతరులతో వివాహేతర సంబంధం పెట్టుకుందని అనుమానంతో తరచూ గొడవపడుతూ ఉండేవాడన్నారు. ఈ నేపథ్యంలో ఈనెల 17న రాత్రి 11:30 సమయంలో నిందితుడు తన భార్యను టవల్‌తో గొంతు బిగించి ఊపిరాడకుండా చేసి హత్య చేశాడన్నారు. మృతదేహాన్ని గోనెసంచిలో ఉంచి తన స్కార్పియో వాహనంలో మైదుకూరు పరిధిలోని ఎద్దుల కనుమలో పడవేశారన్నారు. మృతురాలి తల్లి పార్వతమ్మ ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టామన్నారు. మంగళవారం మధ్యాహ్నం సమయంలో వాహన తనిఖీ చేస్తుండగా నిందితుడు స్కార్పియోలో పారిపోతుండగా సిబ్బందితో వెంబడించి పట్టుకున్నామన్నారు. అతన్ని రిమాండ్‌కు తరలిస్తున్నామన్నారు. కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

కోడి పందెం స్థావరంపై దాడి

నలుగురు అరెస్టు - 5 వాహనాలు, 4 సెల్‌ఫోన్లు స్వాధీనం

ప్రజాశక్తి - వేంపల్లె

మండలంలోని ముత్తుకూరు గ్రామ సమీపంలో నిర్వహిస్తున్న కోడి పందెం కేంద్రంపై పోలీసులు దాడి చేశారు. నలుగురిని అరెస్టు చేయడంతోపాటు వారి వద్ద నుంచి ఐదు వాహనాలు, నాలుగు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. మంగళవారం పోలీసులకు వచ్చిన సమాచారం మేరకు సిఐ నర్సింహులు ముత్తుకూరు గ్రామ సమీపంలో కోడి పందెం కేంద్రంపై దాడులు చేశారు. కోడి పందెం ఆడుతున్న ముద్దనూరుకు చెందిన [illegible], ప్రొద్దుటూరుకు చెందిన రెడ్డప్ప, వేంపల్లెకు చెందిన మస్తాన్, ముత్తుకూరు బాబులను అదుపులోకి తీసుకున్నట్లు సిఐ తెలిపారు. వారి వద్ద నుంచి కోడి కత్తులతో పాటు 5 వాహనాలు, 4 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. కోడి పందెం ఆడుతున్న వారిపై కేసులు నమోదు చేసినట్లు చెప్పారు.

మహారాజశ్రీ జమ్మలమడుగు జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో

O.S.No.57/2023

Andhrapragathi Grameena Bank, Kondapuram, Represented by its Manager, Kondapuram. ...వాది

Vs

D2. Yellaboina Ramudu, S/o Subba Rayudu, aged about 58 years, Hindu, cultivation, residing at D.No.12, S.Thimmapuram Village, Kondapuram mandal, Kadapa dist. ...2వ ప్రతివాది

దావా సమను

పైన పేర్కొన్న వాది, ప్రతివాది అయిన మీరు ఇవ్వలసిన బాకీ సంబంధించి డిక్రీ కోరుతూ మీ పైన దాఖలు చేసిన దావా మీ హాజరు కొరకు పై కోర్టులో 05.08.2025న వాయిదా ఉన్నది. అట్టి దావాలో మీకు ఏమైనా ఆక్షేపణలు ఉన్న యెడల ఆ తేదీన పై కోర్టులో ఉదయం 10.30 గంటలకు హాజరై తెలుపుకొనవచ్చును. లేనంతట మీకు పరోక్షముగా తీర్మానించబడును.

వాయిదా తేదీ : 05.08.2025.

//బై ది ఆర్డర్ ఆఫ్ ది కోర్టు//

సి.సుబ్బారెడ్డి

వాది తరపు అడ్వకేట్, జమ్మలమడుగు.

ప్రజల గొంతును నొక్కుతున్నారు : ఎమ్మెల్సీ

మీడియాతో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డి

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

కూటమి ప్రభుత్వం డైవర్ట్ పాలనతో ప్రజల గొంతును నొక్కుతున్నారని వైసిపి ఎమ్మెల్సీ పొన్నపురెడ్డి రామసుబ్బారెడ్డి తెలిపారు. మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వైసిపిని అప్రతిష్టపాలు చేసి రాజకీయంగా లబ్ధి పొందేందుకు కూటమి ప్రభుత్వం కుట్ర పడుతుందన్నారు. అందులో భాగంగానే ఎలాంటి అవినీతి జరగని మద్యం పాలసీలో అవినీతి ఆరోపణలు చేస్తూ వైసిపి ముఖ్య నేతలపై కేసులు పెట్టి అరెస్టు చేసి భయాందోళన కలిగిస్తున్నారన్నారు. బెల్ట్ షాపులను, కాంట్రాక్ట్ షాపులను రద్దుచేసి నేరుగా ప్రభుత్వమే మద్యం అమ్మే పాలసీని జగన్మోహన్ రెడ్డి తీసుకువస్తే అవినీతి జరిగిందని కక్షపూరితంగా కేసులు నమోదు చేస్తున్నారని ఆరోపించారు. తప్పుడు మేనిఫెస్టోను ప్రజలకు ఇచ్చి అధికారంలోకి వచ్చి వాటిని అమలు చేయలేక డైవర్ట్ పాలన చేస్తున్నారన్నారు. పెద్దిరెడ్డి కుటుంబాన్ని, ఒంగోలు, ధనుంజయ రెడ్డి లాంటి పేరుగల వ్యక్తులను, నాయకులను అరెస్టు చేయడం తగదన్నారు.

సోలార్ బాధితులకు న్యాయం చేయాలి

పెద్దముడియం, మైలవరం మండలాల్లోని గ్రామాలలో సోలార్ ప్రాజెక్టు కింద భూములు కోల్పోయిన బాధితులకు న్యాయం చేయాలన్నారు. కొండాపాపాయపల్లె, కల్వటాల లలోని రైతుల భూములలో రైతులను అడ్డుకుంటూ పోలీసులను కాపలా పెట్టి సిమెంట్ దిమ్మెలు వేశారని, ఇదేంటి అని ప్రశ్నిస్తే దౌర్జన్యాలు చేస్తున్నారని వాపోయారు. గ్రామాలలోని నాయకులను బెదిరింపులకు గురి చేస్తూ కమీషన్ల కోసం ఒక్కొక్కరికి ఒక రకమైన రేటుతో భూములను అమ్మిస్తున్నారన్నారు. అమ్మని వారిని బెదిరించి ఒక ఎకరానికి సంవత్సరానికి రూ. 30 వేలు చొప్పున లీజుకు తీసుకుంటున్నారన్నారు. ఎస్‌సి, ఎస్‌టి, బిసి వారి భూములను ఇష్టానుసారంగా ఆక్రమణలకు గురి చేస్తున్నారన్నారు. సమావేశంలో పొన్నపురెడ్డి గిరిధర్‌రెడ్డి, జిల్లా మున్సిపల్ విభాగం అధ్యక్షులు వల్లంభాయి రిషికేశవరెడ్డి, పట్టణ అధ్యక్షులు పోరెడ్డి మహేశ్వర్ రెడ్డి, పెద్దమొడియం మండల అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, గూడెం చెరువు నాగేశ్వర్ రెడ్డి, బొమ్మేపల్లి అమర్నాథ్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, గొరిగనూరు బోనం సురేష్, సోలార్ బాధితులు పాల్గొన్నారు.

నేటి నుంచి పి4 గ్రామ సభలు

ప్రజాశక్తి - ముద్దనూరు : మండలం లోని 19 గ్రామ పంచాయతీల్లో పి4 సర్వేలో భాగంగా గుర్తించిన బంగారు కుటుంబాలు, మార్గదర్శకులకు గ్రామాల వారీగా బుధవారం నుంచి గ్రామ సభలు నిర్వహించనున్నట్లు మంగళవారం ఎంపిడిఒ రాధాకృష్ణవేణి తెలిపారు. నేటి నుంచి ఆగస్టు 5 వరకు ఆయా గ్రామ పంచాయతీ కార్యదర్శుల ఆధ్వర్యంలో గ్రామ సభలు నిర్వహించనున్నట్లు చెప్పారు. మండలం లోని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపిడిఒ కోరారు.

పేరు మార్పు

వేమిరెడ్డి. వాసవిరెడ్డి అను పేరును వేమిరెడ్డి. వర్షిత దేవిగా మార్చారు. S/o. వేమిరెడ్డి మార్కారెడ్డి. వరికుంట్ల (vi) (po) డోర్.No. 2/89 .S. A. కాసినాయన (మండలం). Y.S.R. కడప (జిల్లా) ఆంధ్రప్రదేశ్.

బలిజ సంఘం నూతన కమిటీ ఏకగ్రీవం

ప్రజాశక్తి - వేంపల్లె

స్థానిక గౌరీ దేవి బలిజ సంఘం నూతన కమిటీని బలిజ సంఘం ఏకగ్రీవంగా ఎన్నుకుంది. మంగళవారం స్థానిక గౌరి దేవి ఆలయంలో నిర్వహించిన సభ్యుల సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా నంబూరు కులాయప్ప, కటిక చంద్రశే ఖర్‌ను రెండవసారి బలిజ సంఘం సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకు న్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మూడు సంవత్స రాలుగా ఆలయ అభివృద్ధికి ఎంతో కృషి చేశామని చెప్పారు. సభ్యుల సమావేశంలో తమపై గౌరవం ఉంచి రెండవ సారి అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు బలిజ సంఘం ప్రజలందరికి కృతజ్ఞతలు తెలిపారు. మరో మూడు సంవత్సరాలు కమిటీ మెంబర్లు, సభ్యుల సహ కారంతో బలిజ సంఘం, గౌరి దేవి ఆలయ అభివృద్ధి మరింత చేస్తామని హామీ ఇచ్చారు. మొదటగా గౌరీదేవి కల్యాణ మండపం ఏర్పాటు కొరకు అడుగులు వేస్తు న్నట్లు చెప్పారు. మూడేళ్లలో ఆల యానికి రూ.30 లక్షల వరకు ఆదాయం సమకూరిందన్నారు.

అంటువ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి - చాపాడు

చిన్నారిని పరీక్షిస్తున్న డాక్టర్ కావ్యమాధురి

